విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు

వేడెక్కిన ప్రచారం

- వరుసగా అభ్యర్థుల నామినేషన్
- ఒంగోలులో వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి, కొండేపిలో వైసీపీ అభ్యర్థి సురేష్ నామినేషన్ దాఖలు
- అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యుల ప్రచార జోరు
- పూటకో పార్టీ మారుతున్న ద్వితీయ, తృతీయ శ్రేణులు
- డబ్బులిస్తేనే ప్రచారంలో పాల్గొంటున్న కార్యకర్తలు

కొండేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ తరపున నామినేషన్ వేస్తున్న కసుకుర్తి పున్నారావు

నామినేషన్ వేస్తున్న ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఈ నెల 18 నుంచి నామినేషన్ల పర్వం కూడా కొనసాగుతుండటంతో ఒక పక్క నామినేషన్ల హడావుడి మరోపక్క ప్రచారంలో అభ్యర్థుల మల్లగుల్లాలతో ఎన్నికల వాతావరనం రసపట్టుగా మారింది. శనివారం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలులో తనతో పాటు తన భార్య లక్ష్మిపేరు మీద రెండు సెట్‌లు నామినేషన్ దాఖలు చేయగా కొండేపీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మంత్రి ఆదిమూలపు సురేష్ కొండేపీలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ రోజు వారి పేరు బలాల మీద బాగుండటంతో సాదా సీదాగా నామినేషన్ చేశారు. ఈ నెల 22న భారీ ర్యాలీతో నామినేషన్లు మరోసారి వేసేందుకు ఇరువురు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే మండలాల వారీగా ఆదిమూలపు సురేష్ జనసమీకరణపై దృష్టి సారించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా తన అసెంబ్లీ పరిధిలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ నెల 24,25 నామినేషన్లు భారీ స్థాయిలో వేయనున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనుండగా టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ 25న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన టీడీపీ అభ్యర్థులు ఎరిక్షన్‌బాబు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎరిక్షన్‌బాబు, వైసీపీకి చెందిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దర్శి టీడీపీ అభ్యర్థి లక్ష్మితో పాటు ఉగ్ర నరసింహారెడ్డి, దద్దాల నారాయణ యాదవ్, సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న బీఎన్ విజయ్‌కుమార్, మేరుగ నాగార్జున కూడా భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేసేందుకు దృష్టి సారించారు. ఈ నెల 25వ తేదీతో నామినేషన్‌ల ప్రక్రియ మిగతా 2 లో ...

రాక్షసపాలనకు చరమగీతం పాడండి

ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఒంగోలు పార్లమెంట్ ఎంపీఅభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి పార్టీ పి కృష్ణారావులు తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం నుండి మండలకేంద్రమైన తర్లుపాడు వరకు అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీలను నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. దీంతోపురవీధులలో రోడ్షోనిర్వహించారు. అనంతరం నాయుడు పల్లి కాలనీలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ ఇమిడి కాశీనాథ్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రజలు రాక్షస పాలనను తలపించారని, ఏ ఒక్కరికి మనశ్శాంతి లేదని ఈ విషయాన్ని రాష్ట్రంలోని ప్రతి అవ్వను,తాతను, అక్కను, చెల్లెను, యువతీ యువకులను అడిగిన మిగతా 2 లో ...

రాష్ట్ర ప్రజల అభివృద్ధి జగన్ ముఖ్య ఉద్దేశం : బూచేపల్లి 2 లో..

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

అద్దంకి టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అద్దంకి నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచారు. రవికుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పేలా మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముందుచూపు వల్లే గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఏపీలో ఏర్పాటు చేసిన ఐటి కంపెనీలను వైసీపీ ప్రభుత్వం వెళ్ళగొట్టిందని తెలిపారు.

మీ ఆశీస్సులతో సేవకుడిగా పనిచేస్తా

టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : మీ ఆశీస్సులతో మీ సేవకుడిగా పనిచేస్తానని ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.ప్రచారానికి టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తుంది. అడుగడుగునా జనం తమ అభిమాన నేతకు నీరాజనాలు పలికారు. ఆయన ప్రచారానికి, ఊరూ,వాడా ఎదురొచ్చి మరీ ఘనస్వాగతం పలికారు.నరేంద్ర వర్మ విజయాన్ని కాంక్షిస్తూ మహిళలు స్వచ్ఛందంగా విజయహారతులిచ్చారు. ప్రతి పల్లె పసుపుమయంగా మారిపోయి జాతరను తలపించింది. వర్మ విజయం పక్కా అంటూ ప్రజలు జయ జయ ద్వానాలు పలికారు జమ్ములపాలెం,చెరువు, జిల్లెలమూడి, మూలపాలెంలో వేగేశన నరేంద్ర వర్మ ప్రచారం విస్తృతంగా సాగింది. కార్యకర్తలను ప్రజలను, అభిమానులను ఉద్దేశించి వేగేశన చేసిన ప్రసంగాలు చాలా ఉత్తేజ భరితంగా సాగాయి. ప్రధానంగా సాగునీరు, తాగునీరు, మురికి కాలువల ప్రక్షాళన,పంటకాలువల నిర్వహణ,వీధి దీపాలు,దోమల నివారణ విషయంలో గత పాలకులు అనుసరించిన తీరుపై జనం నుండి వచ్చిన అభ్యర్ధనలపై ఆయన స్పందిస్తూ వచ్చేది ప్రజా ప్రభుత్వమని ప్రజలందరి జీవితాలను మెరుగు పరచి, సమస్యల్లేని గ్రామాభివృద్ధి, పట్టణాభివృద్ధి సాధించడమే సంకీర్ణ కూటమి ప్రధాన ఉద్దేశ్యమని, నరేంద్ర వర్మ ప్రజలకు వివరించారు. అవ్వతాతల కోసం నెలకు నాలుగు వేల రూపాయలను ఒకటో తారీఖుకల్లా లబ్ధిదారుల చేతిలో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.సైకిల్ గుర్తు పై ఓటేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని గెలిపించాల్సిందిగా ప్రజలను వేగేశన నరేంద్ర వర్మ అభ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో టీడీపి,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

22న 'ఏలూరి' నామినేషన్

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు.సోమవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా మార్టూరు, మార్టూరు గన్నవరం రోడ్డులోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దండుదోవ మీదుగా యనమదుల ఆంజనేయ స్వామి విగ్రహం మిగతా 2 లో ...

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు వేడుకలు కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి, జయ సింహారెడ్డి, కార్యకర్తల అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళ ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలం దరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, కాటం అరుణమ్మ, పార్వతి, షేక్ వాజీద, షేక్ కరీమునీసా, బాలకృష్ణ అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి అవకాశం ఇవ్వండి

ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి

విశాలాంధ్ర - మర్రిపూడి : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే అభివృద్ధి ప్రదాత, సంక్షేమ సారథి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని చిలంకూరు, కాకర్ల, శివరాయనీ పేట, పన్నూరు, కెల్లంపల్లి, అగ్రహారం, ఎస్ టి రాజుపాలెం, గుండ్ల సముద్రం, రేగలగడ్డ గ్రామాలలో జరిగిన ఎన్నికల శంఖారావంలో శనివారం బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసారెడ్డి, వీరనారాయణ, ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు, హనుమారెడ్డి, స్థానిక నాయకులు మాకినేని శ్రీను, బ్రహ్మయ్య, బి కృష్ణారెడ్డి, ఎస్ కృష్ణారెడ్డి, వెంకట్రావు, చెరుకూరి నాగేశ్వరరావు, కొమ్ము ప్రసాద్, తోపాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

22న ఏలూరి నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడ నుంచి యద్దనపూడి మీదుగా జాగర్లమూడిలో మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తారు.అనంతరం పెద్దవారిపాలెం ఆంజనేయ స్వామి విగ్రహం,చర్చల్లో ప్రార్ధనలు అక్కడ నుంచి కొల్లావారిపాలెం మీదుగా పర్చూరు చేరుకుంటారు. అనంతరం బొమ్మల సెంటర్లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం పర్చూరు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ ర్యాలీకి టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే ఏలూరి అభిమానులు తరలి రానున్నారు. ఈ మేరకు ఇప్పటికే గ్రామ స్థాయి నుంచే పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ర్యాలీకి తరలి వచ్చే నేతలకు,కార్యకర్తలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ మహోత్సవ వేడుకకు నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఏలూరి పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రజల అభివృద్ధి జగన్ ముఖ్య ఉద్దేశం

వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్ర ప్రజల అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్దేశం అని దర్శి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెద్దవరం బయ్యవరం గ్రామాలలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక జనరంజకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటి గుమ్మానికి చేరేలా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అని అన్నారు. ఊచేపల్లి సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో నడిపిన ఘనత తమ తండ్రి దేనిని తెలిపారు. ప్రస్తుతం నాకు పదవి లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్న పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా అన్నారు. అలాగే జిల్లా చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అయిన తరువాత రాష్ట్ర ప్రజల భవిష్యత్తుని మార్చే విధంగా రూపకల్పన చేసి పాలిస్తున్నాడని రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసి నాడు నేడు ద్వారా పాఠశాలను కార్పోరేట్ దీటుగా తయారు చేశాడని విద్యా కానుక వసతి దీవెన విదేశీ విద్య తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆమె అన్నారు.

జడ్పిటిసి నుసుమ్ నాగిరెడ్డి ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ బెల్లం చంద్రశేఖర్ ఎన్నా బత్తిన వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ, అభిమానులు బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

రాక్షసపాలనకు చరమగీతం పాడండి

(మొదటిపేజీ తరువాయి)

చెబుతారన్నారు. నెలలోపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుల్లా పనిచేసి గడప గడపకు వైయస్సార్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను, అక్రమాలను, దౌర్జన్యాలను, వివరించి రామరాజ్యాన్ని తలపించే తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం అన్నారు. ఎవరు ఎలాంటి రాగద్వేషాలకులోను కాకుండా స్నేహపూర్వకంగా అందరు కలిసి మెలిసి వచ్చే నెల మే 13వ తేదీన తమ సత్తా ఏంటో చాటాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం తోనే మార్కాపురం జిల్లా అవుతుందని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని వారన్నారు. తెలుగుదేశం తోనే పశ్చిమ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. రాష్ట్రం అప్పులు ఊబిలో మునిగి పోయిందన్నారు. ఈ భారాన్ని ప్రజలపై మోపడం తప్ప మరిఏమి లేదన్నారు, రాష్ట్రంపై వచ్చిన ఆదాయాన్ని దోచుకుని దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు, రోడ్లు లేవు, ప్రాజెక్టులు, యువకులకు ఉపాధి లేదు, వలస కూలీలను ఆదుకున్నది లేదు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు లేవు, అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారనివారన్నారు. ఈ సమస్యలన్నింటిని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి తాయిలాలకు లోబడకుండా మీ పవిత్రమైన ఓటును మీకోసం కాలికి బలపం కట్టుకొని అహర్నిశలు పనిచేసే నాయకులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగన్నాథపురం, తుమ్మలచెరువు, తర్లుపాడు, నాగేళ్ల ముడుపు గ్రామాల నుండి సుమారు 50 కుటుంబాలు ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలో చేరారు.

ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మాజీ ఎంపీటీసీ పుచ్చ నూతల గోపీనాథ్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపత్ రెడ్డి, మాజీ మండల సింగల్ విండో అధ్యక్షుడు తిప్పి రెడ్డి వెలుగొండ రెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, మాజీ ఎంపిటిసి ఇడుపుల వెంకటరెడ్డి,కాశి రాంసింగ్, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు ఎం వెంకటనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌతకట్ల సుబ్బయ్య, కేకాసిరెడ్డి ఈర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య, కే శ్రీనివాసులు, జి వెంకటేశ్వర్లు, రోశప్ప నాయుడు, జి నరసింహులు, టీ చలమా రెడ్డి, మండల టిడిపి నాయకులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

16 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-వెలిగండ్ల : గుడిపాటిపల్లి,రాళ్లపల్లి, వెలిగండ్ల, గోకులం గ్రామాలకు చెందిన 16 మంది వాలంటరీలు శనివారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవోకి అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటరీల వ్యవస్థ పై ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తూ ఉన్నందున జగనన్నకు అండగా నిలిచేందుకు మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను చైతన్యవంతం చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు మేమందరం సిద్ధంగా ఉన్నామని అందుకు ఈ రాజీనామాను అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్నకు మేమంతా అండగా నిలుస్తామని తెలిపారు.

200 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లిలో సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 200 కుటుంబాలు ఒంగోలు పార్లమెంటరీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారికి శ్రీనివాసులురెడ్డి నారాయణరెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగుంట కందుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకున్న కార్యకర్తలు టిడిపిలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు.

వేడెక్కిన ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

ముగియనుంది. దీంతో పోటీలో ఉన్న అభ్యర్థులు వారి పేరు బలాల మీద మంచి ముహూర్తం ఖరారు చేసుకొని కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నామినేషన్ దాఖలు చేస్తున్నారు. మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే జిల్లాలో ప్రచారం హోరా హోరీగా జరుగుతుంది. బరిలో ఉన్న అభ్యర్థుల శ్రీమతులు, కోడళ్లు, కుమారులు, ఇతర బంధుగణం ఎవరికివారే ఒక్కొక్క మండలంలో వేరువేరుగా ప్రచారం చేస్తూ అన్ని గ్రామాల్లో ప్రజలను కలిసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రచారం కార్యక్రమంలో పాల్గొనేందుకు అటు వైసీపీలోను, ఇటు టీడీపీలోను కార్యకర్తలకు రోజువారీగా డబ్బులు, మందు, బిర్యానీ, పంపిణీ చేయక తప్పడం లేదు. కొంతమందినైతే రోజువారీగా కొంత డబ్బు ముట్టచెబుతామని వచ్చేనెల 10వ తేది వరకు కాంట్రాక్ట్ రూపంలో ప్రచారానికి మాట్లాడు కుంటున్నారు. జెండాలు, డీజేలు ఏర్పాటు చేసి వినూత్న రీతిలో ప్రచారాలు ముందుకు తీసుకెళు న్నారు. దీనికి తోడు పోటీలో ఉన్న అభ్యర్థులపై భానుడి ప్రతాపం కూడా లేకపోలేదు. గత నాలుగు రోజుల నుంచి జిల్లాలో 38 నుంచి 42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో అభ్యర్థులు ఎండకు తల్లడిల్లుతున్నారు. అయినా అభ్యర్థులు తప్పక ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మొత్తం మీద జిల్లాలో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోపక్క తాము గెలిస్తే మీ నియోజకవర్గాన్ని, మీ మండలాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీపిస్తామని, ఈ సారి ఓట్లు మాకే వేసి గెలిపించాలని ఎవరికివారే ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి
- ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు కేక్ కటింగ్ చేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అసమర్థ పాలన వలన రాష్ట్రం అప్పులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రం ప్రగతి పదములో నడవాలంటే మరోసారి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ డి ఏ ఓటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్‌రెడ్డిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు ఇంటింటా ప్రచారమును ముమ్మరం చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు ఎంపిటీసీ బొల్ల నరసింహారావు చౌదరి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, గోళ్ళ వెంకటేశ్వర్లు,పాలపర్తి వెంకటేశ్వర్లు, పువ్వాడ రామారావు, నర్సింగ్ సాంబయ్య, దేవరపు మాల్యాద్రి, షేక్ రాజా రంతుల్లా, ఆర్ ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక గ్రామంలోని అంకాలమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు టిడిపి నాయకులు చెరుకూరి శ్రీనివాస రావులపల్లి సురేష్ నలగట్ల సుబ్బారావు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు నాదెండ్ల ఆంజనేయులు సాధినేని శ్రీరామ్మూర్తి మహిళ నాయకురాలు కొత్తపల్లి పద్మ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆశాజ్యోతి చంద్రబాబు

విశాలాంధ్ర-ముండ్లమూరు : నిరుపేదల ఆశాజ్యోతి సంక్షేమ పథకాలను అమలపరిచిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమపల్లి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని శంకరాపురం, పోలవరం, తూర్పు కంభంపాడు, మారెళ్ళ, సుంకర వారి పాలెం, భీమవరం, బొప్పూడివారిపాలెం, పసుపుగల్లు. ఉల్లగల్లు, పులిపాడు, గ్రామాలలో తెలుగు తమ్ముళ్లు భారీ కేకును కోసి ప్రజలకు అభిమానులకు పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో బేతపూడి రామారావు, కుమ్మెత పేరారెడ్డి, గుంటుపల్లి రంగనాయకులు, గోపనబోయిన శ్రీనివాసరావు, వీరపనేని సుబ్బారావు, సోమేపల్లి కోటేశ్వరరావు, దొడ్డాల రామయ్య, మేదరమెట్ల పిచ్చారావు, మేదరమెట్ల నాగేశ్వరరావు. బేతపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర- నాగులుప్పలపాడు : ఈ నెల 23 నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉప్పుగుండూరు గ్రామంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రీడా ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎస్ఎ) ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి 30,116 రెండవ బహుమతి 20,116 మూడవ బహుమతి 15,116, నాలుగో బహుమతి 10,116 అందించటం జరుగుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అందించడం జరుగుతుందన్నారు. క్రికెట్ పోటీలను ఒంగోలు రూరల్ సీఐ టీవీఎస్ అజయ్ కుమార్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పూర్తి వివరాలకు 7893 591227, 8919 431891 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

కొట్టే వారి గృహప్రవేశ వేడుకల్లో కదిరి బ్రదర్స్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన కొట్టే కృష్ణా గృహప్రవేశ వేడుక శనివారం జరిగింది. ఈ వేడుకలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కదిరి ప్రకాశ్‌రావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి హాజరై కృష్ణాకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొట్టే నారాయణ, కొట్టే శివ, కొట్టే కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు వైసీపీ యువత

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామూరు వైసిపి యువ నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓగూరు ఏడుకొండలు.. పుట్లూరి శివరామిరెడ్డి. పుట్లూరు తిరుమలరెడ్డి. బొందిల అల్లూరి. వేటగిరి చందు పాల్గొన్నారు.

24న 'ఉగ్ర' నామినేషన్‌కి తరలి రండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్‌కి భారీగా తరలిరావాలని మండల టిడిపి నాయకులు కొండు విజయ భాస్కర్‌రెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ తేదీ బుధవారం కనిగిరిలో తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నందున టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని పై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

పురుగుమందు తాగి ఇరువురు ఆత్మహత్య

వివాహేతర సంబంధమేనని పోలీసుల అనుమానం

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని కోమటికుంట సమీపంలో పురుగుమందు తాగి ఇరువురు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ వివరాల ప్రకారం పెద్దారవీడు మండలం పుచ్చకాయలపల్లి గ్రామానికి చెందిన పోతిరెడ్డి సత్యనారాయణరెడ్డి (25) కమ్మసాని విజయలక్ష్మి (35) సంవత్సరాలు. వీరిరువురికి గత కొన్ని సంవత్సరాలుగా పరిచయం ఉండటంతో ఈ నెల 5వ తేదీన పుచ్చకాయలపల్లి గ్రామం నుంచి కనబడకుండా వెళ్లారని విజయలక్ష్మి భర్త పోలిరెడ్డి పెద్దారవీడు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కోమటికుంట వద్ద శనివారం ఉదయం రెండు మృతదేహాలు కనిపించడంతో సంటనా స్థలానికి పోలీసులు వెళ్లి దర్యాప్తు చేపట్టగా కనిపించకుండా పోయిన ఆ ఇద్దరే సత్యనారాయణరెడ్డి విజయలక్ష్మిగా గుర్తించారు. అక్రమ సంబంధమే వీరి ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావిస్తూ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్, పెద్దారవీడు ఎస్సై సైదులు పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతురాలు విజయలక్ష్మికి భర్త కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న మృతుల బంధువులతో, గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.

దళిత మహిళ హత్య కేసులో రిలీఫ్ మంజూరు

దళిత నేత నీలం వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : రెండు సంవత్సరముల నాలుగు నెలలు తరువాత ఒంగోలు పట్టణంలో జరిగిన మాదిగ మహిళ కోడూరి శాంతి హత్య కేసులో దళిత నేత నీలం కృషితో రూ.8లక్షల 25వేలు రిలీఫ్ మరియు డిఏతో కూడిన ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ నెలకు రూ.5వేలు చొప్పున దళిత నేత నీలం నాగేంద్రరావు మంజూరు చేయించారు. కోడూరు శాంతి అనే మాదిగ మహిళ ఒంగోలు మహేంద్ర నగరంలో షేక్. అహ్మద్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తుంది. ఈ క్రమంలో వారి బంధువైన షేక్ జిలాని కోడూరు శాంతి దగ్గర 20 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడంతో శాంతి జిలాని వాళ్ళ బంధువులు ఇంటికి వెళ్లి డబ్బులు విషయంపై నానాయాగి చేసింది. అంతట కక్ష పెంచుకున్న జిలాని మహేంద్ర నగర్‌లోని కోడూరి శాంతి ఇంటిలోకి వెళ్లి 2021డిశంబర్ 28న శాంతి మొఖంపై దిండు వేసి చంపినాడు. ఈ కేసు మొదట క్రైమ్ నెంబర్ 282/21 అనుమానాస్పద మృతిగా ఒంగోలు టూ టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు. మృతురాలిది నివాసం ఒంగోలు జకరయ్య హాస్పిటల్ దగ్గర ఉన్న కొండ ప్రాంతం. కోడూరు శాంతి మాదిగ కులానికి చెందినది కావడంతో వారి బంధువులు తమకు ఈ కేస్‌పై న్యాయం చేయాలని దళిత నేత నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. తరువాత నీ లం నాగేంద్రరావు అప్పటి టౌన్ డిఎస్పి నాగరాజుతో కేసు విషయమై చర్చించి హత్య, ఎస్సీ ఎస్టీ యాక్టుగా సెక్షన్లు మార్పించారు. హతురాలి కోడూరు శాంతి మైనర్ 12 సంవత్సరముల కుమారుడు వినయ్ పాల్ అనాధగా మిగిలాడు ఈ కేసులో రిలీఫ్ ఇవ్వాలని అప్పటి కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగినది. కలెక్టర్ కార్యాలయ వైఖరికి నిరసనగా హైకోర్టులో కేసు వేస్తున్నామని సి సెక్షన్ సూపరెంటెంట్ కు చెప్పడంతో ఎట్టకేలకు రెండు సంవత్సరముల నాలుగు నెలల తరువాత కలెక్టర్ రిలీఫ్ మరియు ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ హతురాలి సోదరి యశోదను గార్డియన్ గా నియమిస్తూ కుమారుడు వినయ్ పాల్కు జాయింట్ అకౌంట్ గా 8 లక్షల 25 వేల రూపాయలు మరియు ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన రిలీఫ్ పెన్షన్ ఆర్డర్ ను ఈరోజు శనివారం తన కార్యాలయంలో శాంతి కుమారుడు మరియు సోదరికి దళిత నేత నీలం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి రమణయ్య పాలేటి శ్రీనివాసరావు ఉన్నారు.

మాదిరెడ్డి వారి వివాహ వేడుకలో వైసీపీ అభ్యర్థి దద్దాల

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని అంకాలమ్మ వీధికి చెందిన మాదిరెడ్డి నారాయణరెడ్డి సోదరుడు కుమార్తె కళ్యాణి వివాహ వేడుకలలో కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వధువు ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి మండలం పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయ భాస్కర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి తదితరులు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించండి

విశాలాంధ్ర-దొనకొండ: దర్శి నియోజకవర్గంలో గత 20 ఏళ్ళుగా విస్తృత సేవలను చేసిన బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సతీమణి నందిని, జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ గడప గడపకు తిరిగి ఓటర్లను అభ్యర్థిం చారు. స్థానిక బ్రహ్మారావుపేట, ముస్లింబజార్, వీవీపురం, బేతేలుపురం, అరబస్తాన్, శివాజీనగర్, గుట్టమీదపల్లి, ఓబ్బాపురంలో వారు పర్యటించి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మీ పవిత్రమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జీ కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, గుంటు పోలయ్య, షేక్.గఫార్, సయ్యద్ సైరాబాను, పి.ఇమ్రాన్‌ఖాన్, పిక్కిలి అంకయ్య, దోలా చంద్రా, గోనె జాకోబు, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చిన్న ఇర్లపాడు గ్రామపంచాయతీ చెందిన 20 కుటుంబాలు శనివారం టిడిపిని వీడి వైసీపీలో చేరారు. కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కార్యా లయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలన సాగాలని ప్రజలందరూ కోరు కుంటున్నారని అందుకే వైసీపీలో చేరుకలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ముద్ద ప్రకాష్, రవి, లాభాను, నేలపాటి చంటి, పెద్దబాబు, సాల్మన్, జోసఫ్, ముద్ద ఎబినేజర్, రాజు, యేసయ్య, కిషోర్ శేఖర్ తదితరులు పార్టీలో చేరారు. వైసిపి నాయకుడు ఆవుల భాస్కర్ రెడ్డి, సంగు వెంకటేశ్వర్ రెడ్డి, సంగు కృష్ణారెడ్డి, ముద్దా బాబు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, వైసిపి నాయకులు చిట్టిబాబు, కౌన్సిలర్ శ్రీరామ్, సతీష్ ,కమతం రమణారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీని అధికారం నుంచి సాగనంపాలి

దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-కురిచేడు : ఆంధ్ర రాష్ట్రంలో జగన్ మార్కు పాలన సాగుతుందని నిరంకుశ పాలన సాగిస్తుందని రౌడీ పాలన సాగుతుందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి గుట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో పడమట వీరాయ పాలెం పంచాయతీ పరిధిలో గల బీసీ కాలనీ యంగాయపాలెం పడమటి వీరాయపాలెం గ్రామాలలో శుక్రవారం రాత్రి రోడ్డు షో నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రము అధోగతి పాలు అయిందని రాష్ట్రములో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలతో తాండవిస్తుందని రాష్ట్రంలో అత్యవసర వస్తువులు ధరలు చుక్కలు అంటాయని పేద ప్రజలు అధిక ధరలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు తాగు సాగునీటి కోసం రైతులు అల్లాడు తున్నట్లు తెలిపారు కురిచేడు మండలంలో అనేక సమస్యల ఆలయంలో చుట్టుముట్టి సిక్కుకుందని ఆమె అన్నారు. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఈ ఎన్నికలలో నన్ను అఖండ మెజార్టీతో గెలిపిస్తే నీటి సమస్య రహదారి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలాగే పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన మాగుంట శ్రీనివాస్‌రెడ్డిని కూడా గెలిపించాలని కోరారు అలాగే రాష్ట్రంలో సైకో పాలన పోవాలని సైకిల్ పాలన రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారప శెట్టి పాపారావు టిడిపి మండల అధ్యక్షులు నేమి లయ్య మాది అధ్యక్షులు నాగరాజు మొగల్ మస్తాన్వలి గొట్టిపాటి వెంకటేశ్వర్లు పోకూరి కోటిలింగం డాక్టర్ సునీల్ పడమర వీరపాలెం మాజీ సర్పంచ్‌లు గణపతి శేషయ్య రావిపాటి శ్రీను జల్లి మునయ్య జి వెంకటేశ్వర్లు టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకును కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి పెట్టారు. రానున్న ఎన్నికల్లో గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెదెపా నాయకులు ఉడతా శ్రీనివాస్, నాగులపాటి శివ కోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, కొమ్మతోటి సుబ్బారావు, నారయ్య, పులిమి రమణాయాదవ్, షేక్.సుభాని, కుందుర్తి లక్ష్మణ్, షేక్.షఫీవుల్లాఖాన్, తోహిద్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి పార్థసారధిని కలిసిన బీటీపీ రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధిని బీటీపీ రాష్ట్ర నాయకులు శనివారం శీలంవారిపల్లిలోని కెబిఆర్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్థసారధిని నాయకులు శాలువాతో సత్కరించారు. భైరవకోన ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ లక్కిపోగు ప్రసాద్, వైస్సార్సీపీ ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు లక్కిపోగు ప్రకాశ్, యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఎలీషా, డేవిడ్, ఆనంద్‌రావు, కెబిఆర్ కళాశాల డీన్ సున్నా త్రిమూర్తులు, దువ్వూరి మాలకొండయ్య పాల్గొన్నారు.

మాగుంట ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మరియు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సమక్షంలో తర్లుపాడు మండలంలోని తర్లుపాడు, నాయుడుపల్లి, తుమ్మలచెరువు, బుద్ధ పల్లి, కేతగుడిపి, నాగేళ్ల మడుపు గ్రామాల నుండి ఇద్దరు మాజీ సర్పంచులు సహా 90 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అంగిరేకుల అంకయ్య (మాజీ సర్పంచ్ బుద్ధపల్లి), మక్కెన బాలయ్య (మాజీ సర్పంచ్) బత్తుల అంకయ్య, బత్తుల వెంకటరత్నం, బాల వెంకటేశ్వర్లు, భీమన బోయిన శ్రీనివాసులు, సర్సింగ్ శీను, చేతులు శ్రీనివాసులు, పరికల రంగయ్య, పరికల రంగనాయకులు, పరికల రంగస్వామి, బొప్పరాజు శ్రీనివాసులు, పొదిలి రామయ్య, గద్దం వెంకట సుబ్బయ్య, తిరుమల్‌రెడ్డి చిన్న పెద్దిరెడ్డి, తిరుమల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కరేటి శేఖర్, పొడతరపు అంకయ్య, ఎరికల కాశయ్య, ఏరదేశి వెంకటేశ్వర్లు, బొప్పరాజు వెంకట చెన్నయ్య, గాలి కాశిరెడ్డి తదితరులు 90 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

గొట్టిపాటి లక్ష్మీ నామినేషన్‌ను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి టిడిపి అభ్యర్థిని గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ నామినేషన్ కార్యక్రమాన్ని 22న విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. ముళ్ళమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మండల నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గొట్టిపాటి రాంబాబు, సుమన్ హాజరైనారు. సోమవారం దర్శిలో జరిగే నామినేషన్ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మాజీ టిడిపి అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మేదరమెట్ల వెంకటరావు, పరుచూరి కృష్ణ, మాజీ జెడ్పిటిసి లు పరగాని పోలు, కొక్కెర నాగరాజు, సర్పంచులు కూరపాటి నారాయణస్వామి, మాజీ సర్పంచ్ బద్రి భూపాల్ రెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి, గుద్దేటి నారాయణరెడ్డి, మానం నరసింహారావు, కొర్రపాటి బుచ్చిబాబు, జిల్లెల్లమూడిచౌదరి, చావా బ్రహ్మయ్య, మీనగ నందగోపాల్, కిలారి ఆంజనేయులు, కాటూరి గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని కనిగిరి కందుకూరు రహదారిలో పెదఅలవలపాడు పెట్రోల్ బంకు వద్ద ఎస్సై టి రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నగదు మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ తనిఖీలు జరిపామన్నారు. వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు లేని డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతికి అడ్డా బాలినేని

- ◈రాజకీయంగా చేయూతనిచ్చిన సొంత బావకు వెన్నుపోటు
- ◈ ఐదుసార్లు ఎమ్మెల్యే ఒంగోలుకు చేసింది ఏమీ లేదు
- ◈ భూ కబ్జాలలో, నకిలీ స్టాంపుల కుంభకోణంలో, గ్రానైట్ రంగం దోపిడీలో బాలినేనిదే అగ్ర తాంబూలం
- ◈ 25 గ్రానైట్ క్వారీల నుండి రూ.25 కోట్లు అక్రమ వసూళ్లు
- ◈ ఎర్రజర్ల కొండ భూ అభివృద్ధికి ఖర్చు చేసిన రూ.35 కోట్లు ఎవరు తిన్నారో చెప్పాలి
- ◈టీడీపీ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి ఫైర్

విశాలాంధ్ర -ఒంగోలు: రాజకీయంగా ఎదుగుదలకు ఎంతో సహకరించిన సొంత బావమరిది వై.వి సుబ్బారెడ్డిని వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర బాలినేని శ్రీనివాసులు రెడ్డిది అని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో సూర్య ప్రకాశ్ రెడ్డి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో బాలినేనికి ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి సీటు రావడంలో ఆయన బామ్మర్ది వై వి సుబ్బారెడ్డి, తన తోడల్లుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఒప్పించాలని తెలిపారు. ఆ తర్వాత కాలంలో కూడా ఒంగోలు ఎంపీగా వైవి సుబ్బారెడ్డి పనిచేసిన కాలంలో బాలినేని రాజకీయ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు ఇచ్చారన్నారు. అటువంటి సుబ్బారెడ్డిని బాలినేని వెన్నుపోటు పొడిచారన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ఒంగోలుకు చేసింది ఏమీ లేదన్నారు. భూ కబ్జాలలో, నకిలీ స్టాంపు కుంభకోణం లో, గ్రానైట్ రంగంలో అక్రమ వసూళ్లలో బాలినేనిదే అగ్ర తాంబూలమన్నారు. కడప జిల్లాలోని కమలాపురం కు చెందిన రఘురెడ్డి బాలినేనికి బినామీ అన్నారు. రఘురెడ్డి జిల్లాలో జరిగే అన్ని పనులలో అక్రమ వసూళ్లు చేయడం లేదా అని ప్రశ్నించారు. ఆర్యవైశ్యలకు చెందిన గ్రానైట్ క్వారీలకు రెన్యువల్ చేపిస్తానని హామీ ఇచ్చి అక్రమ వసూళ్లకు పాల్పడడం లేదా అని ప్రశ్నించారు. రెన్యువల్ చేయించకుండానే క్వారీలలో అక్రమ తవ్వకాలకు పాల్పడలేదా అన్నారు. మీ మరో బినామీ భక్తవత్సల రెడ్డి ద్వారా చీమకుర్తి లోని 25 క్వారీల డంపింగ్ లను సాకుగా చూపి రూ.25 కోట్లు అక్రమంగా వసూలు చేయలేదన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా వాహనాల ద్వారా గ్రానైట్లు కృష్ణపట్నం, చెన్నై పోర్ట్ లకు తరలించలేదా అన్నారు. నీ వియ్యంకుడు కు చెందిన శ్రీకరి విల్లాస్ లో ఏడు అడుగుల ఎత్తు గ్రావెల్ ఎర్రజెర్ల కొండది కాదా అని ప్రశ్నించారు. మీ భార్య దగ్గర బంధువు రమేష్ రెడ్డి కి సంబంధించిన దేనువకొండ క్వారీల బిల్లుతో ఎర్రజెర్ల కొండ మట్టిని శ్రీకర విల్లాస్కు తంలించలేదా అన్నారు. ఎర్రజర్ల కొండ భూమి అభివృద్ధి పేరుతో కేటాయించిన నిధులు రూ.35 కోట్లు ఎవరెవరు తిన్నారో చెప్పాలని అన్నారు. ఒంగోలు నగరంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు అక్రమ దందాలకు పాల్పడలేదా అన్నారు. హైదరాబాదులో అలిగి కూర్చున్న మీకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రూ.7 కోట్లు ఇచ్చి బుజ్జగించలేదా అన్నారు. ఒంగోలు టీడీపీఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు, తన పైకి రిమ్స్ లో దళితులను దాడికి ఉసిగొల్పలేదా అని అన్నారు. సమతా నగర్ ఘటన సమయంలో తాను కొండేపిలో ఉంటే తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించింది మీరు కాదా అని బాలినేని శ్రీనివాసరెడ్డి, అతని తనయుడు ప్రణీత్ రెడ్డిలను ప్రశ్నించారు. తనపై తన కుటుంబం పై ఎవరు దాడులకు పాల్పడిన దాని వెనుక బాలినేని శ్రీనివాస్ రెడ్డి అతని కుమారుల హస్తం ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో ఒంగోలు ను అభివృద్ధి చేసిన దామచర్ల జనార్దన్ కు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకుముందుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అద్దంకిలో మూడు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి నియోజకవర్గానికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు శనివారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ తరపున అడుసుమల్లి కిషోర్ బాబు, బహుజన సమాజ్ పార్టీ తరపున మందా జోసఫ్,పిరమిడ్ పార్టీ తరపున గుమ్మా సదా శివరావులు తమ నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివి,సునీల్ కు అందజేశారు.

23న ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఈ నెల 23వ తేదీ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ నెల 22వ తేదీ రాత్రి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చీరాల నియోజకవర్గానికి రానున్నట్లు, 23వ తేదీ నియోజకవర్గంలో రోడ్డు షో నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే రోజున కాంగ్రెస్ పార్టీ బీ ఫారంను ఆమంచి కృష్ణమోహన్‌కు ఇచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించనున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమం మాలను విజయవంతం చేయడానికి ఆమంచి అనుచరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో చీరాల రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వేసవిలో ప్రయాణీకుల దాహం తీర్చటానికి చల్లని మంచి నీటి చలివేంద్రంను రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎన్.సింగయ్యచే ప్రారంభింప చేశారు.ఈ చలివేంద్రం జూన్ నెల వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, వంగర పూర్ణచంద్రరావు, డివి సురేష్, జివై ప్రసాద్, కె.ఆంజనేయులు, జి.శివరామప్రసాద్, భాషా తదితరులు పాల్గొన్నారు.

80వ రోజుకు చేరిన అన్నదానం

విశాలాంధ్ర - వేటపాలెం : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దేవాంగపురి పంచాయతీలో గల గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం శనివారం నాటికి 80 రోజుకు చేరింది.ఈ సందర్భంగా సాఫ్వేర్ ఇంజనీర్ కట్టెంపూడి రాజేష్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వేటపాలెం రోటరీ అధ్యక్షుడు బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేసే సమయంలో కట్టెంపూడి రాజేష్ తన వద్ద విద్యార్థిగా చదువుకున్నాడని చెప్పారు.పెద్దల ఎడల,గురువుల ఎడల,కుటుంబ సభ్యుల యెడల గౌరవం కలగటం వల్ల రాజేష్ ఉన్నత స్థాయికి ఎదిగాడని వివరించారు.అనంతరం 60 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు,సభ్యులుఖదీర్ భాష, ఊట్ల వెంకటేశ్వర్లు,కొత్త శ్రీనివాసరావు,గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-అద్దంకి: శింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న రాతి ముఖమండపం నిర్మాణానికి పొదిలి మండలం తలమళ్ళ గ్రామానికి చెందిన తెల్లామేఖల శ్రీనివాసులు వీరి ధర్మపత్ని శివకుమారిలు శనివారం రూ లక్షా నూటపదహారు రూపాయలు విరాళాన్ని ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెద్దినేని శ్రీనివాసరావుకు అందజేశారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ నెంబర్ కేటాయించాలి

-ఏపీ టీచర్స్ గిల్డ్ వినతి

విశాలాంధ్ర-ఒంగోలు: ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ నెంబర్ కేటాయించాలని ఏపి టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకరరెడ్డి కోరారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం పని చేయుచున్న 2200 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రావిడెంట్ ఫండ్ నెంబర్ కేటాయించాలి మే నెల జీతం అకౌంట్లో జమ అవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఉద్యోగికి ప్రాన్ నెంబర్ గాని మరియు 2004 సంవత్సరం ముందు సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు తప్పనిసరిగా పిఎఫ్ నెంబర్ ఉండాలని ప్రభుత్వ అధికారులు శాలరీ బిల్లు నందు ఈ కాలము నమోదు చేశారన్నారు. కనుక మే నెల జీతం కొరకు తప్పనిసరిగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులు కూడా పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయుటకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పర్మిషన్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల అరియర్ బకాయిలు పీఎఫ్ అకౌంట్ నందు ప్రభుత్వ ఉపాధ్యాయులకు జమవుతాయన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయ సిబ్బందికి పిఎఫ్ అకౌంట్ లేనందున వెంటనే ఓపెన్ చేయుటకు పర్మిషన్ ఇవ్వాలని కోరారు.

పెంచిన పింఛన్లు అందిస్తాం

- ఎన్డీఏ చీరాల నియోజకవర్గ అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికి పెంచిన పింఛన్లు అందిస్తామని ఎన్డీఏ చీరాల నియోజకవర్గ అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు.స్థానిక నవాబ్ పేటలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక మహిళ పింఛను గురించి తెలుపగా అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పింఛన్లు అందిస్తామని కొండయ్య తెలిపారు. సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా తెదేపాను అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. స్థానిక ఎల్.బీ.ఎస్ నగర్, వెంగళరావు నగర్, పేరాల ఏ.ఆర్.ఎం హైస్కూల్ ప్రాంతం,ఆనంద పేట,శృంగార పేటలలో ఎన్నికల శంఖారావం ప్రచారం నిర్వహించారు.అనంతరం పేరాలలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.అనంతరం పందిళ్లపల్లి పంచాయితీలో ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు.బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద యెత్తున తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'ఏలూరి'ని కలిసిన వింజనంపాడు గ్రామస్తులు



విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివ రావును మండలంలోని వింజనంపాడు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అందరూ కలిసికట్టుగా పనిచేయాలని,పథకాల గురించి ప్రతి ఇంటికి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాదినేని రంగారావు,సాగినేని సుధీర్ బాబు,కోడూరి నాగరాజు,తూబాటి వెంకటేష్, కోకా రాంబాబు తూబాటి బాలకృష్ణ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసం తెలుగు బడిలో చేరండి .....

విశాలాంధ్ర-ఒంగోలు: ఆధునిక విద్యావిధానంలో అన్ని సబ్జెక్టులు ఇంగ్లీషు లోనే నేర్చుకుంటున్న నేటి విద్యార్థులు తెలుగులో తప్పులు లేకుండా వ్రాయడం, ఉచ్చారణ దోషాలు లేకుండా చదవడంలో చాలా ఇబ్బంది పడటం మనం గమనిస్తున్నాం.ఇటువంటి నేపథ్యంలో తెలుగు ఉపాధ్యాయురాలిగా 30 ఏళ్ళ విశేష అనుభవం కలిగిన శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి ఈ వేసవి సెలవులను పురస్కరించుకుని చిన్నారులకు తెలుగు నేర్పడానికి 30 రోజుల ప్రత్యేక శిక్షణా తరగతులను 1 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించాలనిఆ సంస్థ గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ఒక ప్రకటన చేశారు. వివరాలు 9866014619 అనే నెంబరు కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.

వైసీపీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి నియోజకవర్గంలో రోజు రోజుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి భారీగా మద్దతు పెరగడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలలో మరింత జోష్ పెరిగింది.మండల పరిధిలోని సూరేపల్లి పంచాయతీ పరిధిలోని పలు కుటుంబాలు టీడీపీని వీడి శనివారం అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాణెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన వారిలో కొసుదుల అంకాలరెడ్డి,శరాబంది,దొడ్డ సింగరకొండ,దొడ్డ ఏడుకొండలు,నూక తోటి రామయ్య ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరగా వీరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర రావు,మండల బాధ్యులు బ్రహ్మారెడ్డి,చింతల శ్రీనివాసరావు,ఏల్చూరి రవీంద్ర ఉన్నారు.

మా నాన్నను ఆదరించండి: దివ్యేష్‌రెడ్డి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాబోయే ఎన్నికల్లో మా నాన్న ను ఆదరించి గెలిపించాలని గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు దివ్యేష్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చెట్టిచర్ల, జేబికే పురం గ్రామాలలో తిరిగి గ్రామ ముఖ్య నాయకులను, గ్రామ పెద్దలను కలిసి జరగబోయే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

కూటమి అభ్యర్థి 'ఉగ్ర'ను గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కొరకు సహకరించాలని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కొట్టాల పల్లి గ్రామంలో ప్రతి గడప గడపకి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండా విజయ భాస్కర్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొండా శ్రీనివాసులురెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి పెద్దిరెడ్డి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఎక్కంటి మాలకొండా రెడ్డి, కేలం చంద్ర శేఖర్ రెడ్డి, కొండూ వెంకటేశ్వర్లు, మాల్యాద్రి రెడ్డి, భూమిరెడ్డి క్రిష్టయ్య కొండూ రమణయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం పై మేలుకొలుపు కళాజాత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మండల కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో శనివారం మేలుకొలుపు కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్లు కరిముల్లా ఏడుకొండలు భాష ఆశ సుందరీలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలోని 34వ డివిజన్ నందు డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు టీడీపీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, గెలిపించుకుని గౌరవ సభలో మళ్లీ ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత మన అందరం తీసుకొని పని చేయాలని సందర్భంగా నాయకులకి మరియు కార్యకర్తలకీ సూచించడం జరిగినది. యోగయ్య యాదవ్ ,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

జిల్లా తెదేపా కార్యాలయంలో...

స్వర్ణాంధ్ర సృష్టికర్త, నవ్యాంధ్ర నిర్మాణ కర్త, విజన్ 2020 స్ఫూర్తి దాత, విజన్ 2047 రూపకర్త అయి నటువంటి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, జిల్లా అధికార ప్రతినిధి మొఘల్ కాలేషా బేగ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్ర బాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నేతలు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా 40 సంవత్సరాల యువకు డిలాగా కష్టపడుతూ సమాజ హితం కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం, సంకల్ప బలంతో, ముందు చూపు తో పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మే 13న నిర్వహించే ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీని గెలి పించి చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, నేవర్, బాబు, అనిల్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఎస్.ఎస్.టి బృందాలను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు,మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడానికి చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్, నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుమర్తివారిపాలెంలోని అల్లూరి లాకులు వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు నగదు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువులను ఆశగా చూపి ప్రజలను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందన్నారు. చెక్ పోస్టులలో వాహన తనిఖీలు నిర్వహించే సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర వస్తువులను కట్టడి చేయాలన్నారు. తనిఖీ చేసిన వాహనాల యొక్క వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలని సూచించారు.వాహన తనిఖీలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా వీడియోగ్రాఫీ చేయించాలన్నారు.సరైన పత్రాలు లేకుండా రూ.50 వేలు కంటే ఎక్కువ నగదు ఎవరైనా తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు.చెక్‌పోస్టులలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు,పరిమితికి మించిన నగలు తీసుకువెళ్ల వద్దని,ఒకవేళ అత్యవసర వైద్యం,కళాశాలల ఫీజులు,వ్యాపారం, పెళ్ళిళ్ళు,ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్ళవలసి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు,ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు.

చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున, ఎస్.ఎస్.టి టీమ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గత కొద్దిరోజులుగా కాస్తున్న ఎండ వేడిమికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడదెబ్బ తగల కుండా తగు జాగ్రత్తలు తీసుకు న్నప్పటికీ ఎంతో మంది వృద్ధులు అస్వస్థత పాలవుతున్నారు.దిగువ మధ్యతరగతి ప్రజలైతే ఎండ వేడిమికి అల్లాడిపోతున్నారు. స్థానిక వీర రాఘవ పేటకు చెందిన శమంతపూడి వెంకాయమ్మ (85) శుక్రవారం పెండవేడికి తాళలేక ప్రాణాలు విడిచింది ఎటువంటి ఆధారం లేని వెంకాయమ్మను దూరపు బంధువులు అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. ఏప్రిల్‌లోనే ఈ మాదిరి ఎండలు ఉంటే ముందున్న కాలంలో ఎంతమంది వృద్ధులు ప్రాణాలు పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పందిళ్లపల్లిలో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహిస్తున్నాయి. పంది ళ్లపల్లి, సలకలవీడు గ్రామాల్లో శనివారం కంభం సీఐ రామకోటయ్య, ఎస్సై బి. నరసింహారావుల ఆధ్వర్యంలో సెంట్రల్ ఆర్ముడు రిజర్వ్ పోలీసులు కవాతు నిర్వహించారు.

వాహనదారులకు లైసెన్సు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : టూవీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనదారులు రిజిస్ట్రేషన్, లైసెన్సు తప్పనిసరిగా కలిగివుండాలని స్థానిక ఎస్ఐ ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన సీఎస్‌పురం బస్టాండ్ సెంటర్‌లో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ టూవీలర్

వాహనదారులు లైసెన్సు, హెల్మెట్, రిజిస్ట్రేషన్ తప్పక కలిగివుండాలని అదే విధంగా ఫోర్‌వీలర్ వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, పరిమితికి మించి డ్రైవింగ్ చేస్తున్నా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం, నాటుసారా అమ్ముతున్నట్లయితే తమకు సమాచారం అందించాలని కోరారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్ ప్రసాద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నరేంద్రవర్మ గెలుపే బీసీ సంక్షేమ సంఘం లక్ష్యం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న ఎన్నికల్లో నరేంద్ర వర్మ గెలుపే లక్ష్యంగా బీసీ సంక్షేమ సంఘం పని చేస్తుందని,బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావుగారు ప్రకటించారు.రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బాపట్ల నియోజకవర్గ టీడీపి,బీజేపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మకి మద్ధతు ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేగేశన నరేంద్ర వర్మ లాంటి మంచి వ్యక్తిని గెలుపించుకుంటే అనగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు.సామాజిక న్యాయం చేస్తామంటోన్న వైసీపీ పాలకులకు అసలు సామాజిక న్యాయం అనే మాటకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు.విద్యా,వైద్యం,ఉచితంగాఅంది వ్వాలని,అలాంటివి లేకుండా, తాయి తాలు ఇచ్చుకుంటూ పోతూ దానిని సంక్షేమమనే పేరు పెట్టడం తగని వైసీపీపై మండ పడ్డారు.పంచయితీల్లో, నిధులేన్ని కార ణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేద న్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షులు క్రాంతికుమార్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి సంబంధించిన విషయం గురించి మా ట్లాడటానికెళ్తే మీరు రాంగ్ అడ్రస్ కొచ్చి నట్లున్నారని వ్యంగ్యంగా మాట్లాడారని కోనరఘుపతిపై మండిపడ్డారు. ఇదే విషయాన్ని వేగేశన నరేంద్ర వర్మ చాలా సానుకూలంగా స్పందించారాని అందరూ కలిస్తేనే సమాజం, కచ్చితంగా బీసీల సంక్షేమానికి అందరూ కలసికట్టుగా పని చేద్దామని నరేంద్ర వర్మ అన్నారని క్రాంతి కుమార్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్య దర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రధాన రంగాలైన టూ రిజం,ఆక్వా, అగ్రికల్చర్ రంగాల్లో ఎలాంటి అభివృద్ధి చేశారో ఈ అయిదేళ్లలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోనరఘుపతిని డిమాండ్ చేశారు.మూడు పరిశ్రమలను తెస్తానని హామీలు,వాగ్ధానాలు చేసిన కోన రఘుపతి ఈ విషయంలో ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కుల వృత్తులు, చేతి వృత్తులు చేసుకునే బడుగు బలహీన వర్గాల ప్రజలు వైసీపి పాలనలో అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన చెందారు.ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పి తన సేవాగుణంతో ఎంతోమంది నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపిన వేగేశన నరేంద్ర వర్మని గెలిపించాలని జిల్లా బీసీ ప్రజలకు పిలుపునిచ్చా రు.వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో యాభైశాతం ఉన్న బీసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కచ్చితంగా కృషి చేస్తుందన్నారు.బీసీలందరికీ సమ న్యాయం కల్పిస్తామని ఈ విషయంలో నూటికి నూరుశాతం శక్తివంచన లేకుండా పని చేస్తానని వేగేశన నరేంద్ర వర్మ హామీ ఇచ్చారు. జిల్లా న్యాయసలహాదారులు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శులు ఎన్.ఎస్.పి రాజు,మారం రవికుమార్,బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, బాపట్ల పట్టణ యువజన అధ్యక్షులు ఉప్పలదిన్నె గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌తో అన్ని వర్గాలకు లబ్ధి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడంతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయగల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని రేపల్లె నియోజకవర్గ టీడీపీ పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆరేపల్లి పంచాయతీ ఉచావారిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 రోజుల్లో ఈ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వస్తుందని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ నాగుల పున్నారావు,నాగుల నరేంద్ర,ఏనుగుల కోటేశ్వం రావు,మారిశెట్టి వరప్రసాద్,చందు,గంగా రత్తయ్య, జన సేన నాయకులు సురేష్,మొహమాటం పృథ్వీ, శ్రీనివాసరావు,డేగల సుబ్బారావు,చిమట సదాశివరావు, ఎల్లల భాస్కరరావు,ఉచా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా కొచ్చెర నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల అసెంబ్లీ స్థానానికి కొచ్చెర వినయ్‌రాజు స్వతంత్ర అభ్యర్థిగా శనివారం నామినేషన్ దాఖలు చేశారు. బాపట్ల తాహశీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. జిల్లాలో 8 మంది నామినేషన్ దాఖలు చేశారు. వేమూరు లో పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా విజయ్‌కుమార్ కొట్టెపోగు, రేపల్లెలో బీఎస్పీ అభ్యర్థిగా డొక్కా శ్రీనివాసరావు,బాపట్లలో స్వతంత్ర అభ్యర్థిగా ఉప్పాల మురళీ, టీడీపీ అభ్యర్థిగా హరికుమారి వేగేశన, అద్దంకిలో పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అడుసుపల్లి కిషోర్, బీఎస్పీ అభ్యర్థిగా మండా జోసఫ్‌లు ఆయా నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్శి నియోజకవర్గ టిడిపి గొట్టిపాటి లక్ష్మి పార్టీ కార్యాలయంలో జన్మదిన కట్ చేశారు.

వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు

దర్శి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపి పార్టీలోకి భారీగా చేరుతున్నారు. టిడిపి కొట్టిపాటి లక్ష్మి పార్టీ కండువాలు కప్పుకుంటున్నారు. శనివారం చందలూరు నుండి 21 కుటుంబాలు కురిచేడు మండలం బోధనం పాడు నుండి 16 కుటుంబాలు, తెల్లపాడు గ్రామం నుండి 18 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఆమెతో పాటు వెంట పిచ్చయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'ఏలూరి' సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

- ఇంకొల్లు,మార్టూరు, దేవరపల్లిల నుంచి పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు వైసీపీ శ్రేణులు జై కొట్టి తెలుగుదేశం పార్టీ తీర్థం పుట్టుకుంటున్నారు. టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పార్టీలో ఉత్సాహం కనబరుస్తున్నారు.ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి మచ్చలేని నాయకత్వం సేవా కార్యక్ర మాలకు ప్రజలంతా ఆయన వెంట నడిచేందుకు కదం తొక్కుతున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది వైసీపీ శ్రేణులు ఏలూరి సమక్షంలో సైకిల్ ఎక్కేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పర్చూరులో వైసీపీ శ్రేణులు నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు ఆ పార్టీని తెలుగుదేశం పార్టీలో చేరుతుండడంతో వైసీపీ బెంబేలెత్తిపోతున్నారు.వైసీపీ శ్రేణులను ఎమ్మెల్యే ఏలూరి ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నానంటూ భరోసానిస్తూ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. బొబ్బేపల్లి మాజీ సర్పంచ్ పెంట్యాల రామారావు,మాజీ ఎంపీటీసీ దుడ్డు దానయ్య ఆధ్వర్యంలో 200 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వారిలో దుడ్డు బాలు, ఐ.మాల సుబ్బారావు, దొడ్డ రామకృష్ణ,దొడ్డ శ్రీహరి రావు,దొడ్డ శ్రీను,గంగ శేషగిరి,దైత ప్రతాప్,పుల్లగోర కిషోర్,తైదల వెంకట్రావు,పుల్లగోర శేషయ్య, బత్తుల సూరిబాబు, పుల్లగోర ప్రసాద్, తైదల అశోక్,కొండమూరి నాని,కొర్రపాటి ప్రవీణ్, పుల్లగొర శ్యామ్,పట్టేటి వెంకటస్వామి,పుల్లగోర శ్రీకాంత్, పుల్లగొర పెద్ద శేషయ్య, చింతలపూడి ఏసురత్నం,గంగాధర్ సింగరకొండ,ఐలవరపు గంగాధరరావు,దుడ్డు దేవయ్య,పారి దేవదానం, మాలెంపాటి మల్లయ్య, గడ్డం శేషయ్య,వీరితోపాటు మరో 150 కుటుంబాలు పార్టీలో చేరారు.మార్టూరుకు చెందిన రాంనగర్ నేతాజీ నగర్ కు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యేలు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో చెరుకూరి అంజయ్య,నాగండ్ల శ్రీను,నాగండ్ల జనార్ధన్,నాగండ్ల మురళి, షేక్ మస్తాన్బి ,సయ్యద్ కాసింబి,షేక్ అభిబన్నీ, జిడిం జ్యోతి, షేక్ పరివిన్‌లు తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో దేవరపల్లి గురవయ్య, వంకాయలపాటి కృష్ణుడు, వినుకొండ నాగరాజు, జాగర్లమూడి వీరాంజనేయులు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కుంభ సాంబశివరావు, కుంభ నాగేశ్వరరావు, చెప్పవరపు శ్రీను, గోగులమూడి బాబు,గోగులమూడి సామేలు తదితరులున్నారు.

కూటమి పాలనతోనే సంక్షేమం అభివృద్ధి

విశాలాంధ్ర - నిజాంపట్నం : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ పాలనతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని కూటమి రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు.శనివారం మండలంలోని బావాజీపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే అనగాని పాల్గొన్నారు.తొలుత గ్రామ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అనగానికి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.ఈ సంద ర్భంగా ప్రచారంలో ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ తీరప్రాంతాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని చెప్పారు.ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, రాష్ట్రంలో అన్ని విధ్వంసాలేనని విమర్శించారు. తిరోగమనంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రంను మళ్లీ పురోగతికి తీసుకువచ్చే సత్తా గల నాయకుడు చంద్రబాబేనన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెంది భావితరాల భవిష్యత్తు ఉంటుందని, చంద్రబాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని చేయగలుగుతారని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి, ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జనసేన నాయకులు మత్తి భాస్కం రావు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, నరేష్ యాదవ్, వెంకట్ యాదవ్, ఖాదర్ బాబు, బావాజీపాలెం టీడీపీ నాయకులు జీలాని, రబ్బానీ, ఆకాశం వెంకటేశ్వరరావు, కొలసాని రాము, మరకా ముసలయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

దుర్గాదేవికి వెండి కిరీటం, ముక్కు పుడక బహూకరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు కదిరి ప్రకాష్‌రావు శ్రీమతి కుసుమ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారికి వెండి కిరీటం, సుంకర వెంకటాద్రి, సుజనలు త్రిముఖ దుర్గాదేవి అమ్మవారికి బంగారు ముక్కు పుడకలు చైర్మన్ సిద్దు రమణారెడ్డి చేతులు మీదుగా త్రిముఖ దుర్గాదేవి అమ్మవారికి సమర్పించారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు కదిరి బాబురావు కుటుంబ సభ్యులను ఆహ్వానించి వారి చేత త్రిముఖ దుర్గాదేవి అమ్మవారికి కుంకుమార్చన పూజలు, కాలభైరవేశ్వరస్వామికి, నగరేశ్వర స్వామికి అభిషేకం పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు కుటుంబ సభ్యులు, చైర్మన్ సిద్దు రమణారెడ్డి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా

- అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల : స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా కొనసాగుతుందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిసర ప్రాంతాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేసి, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసిన భవనాలను దాని పరిసర ప్రాంతాలను,రాకపోకలకు అవసరమయ్యే మార్గాలను రెవెన్యూ, పోలీస్ అధికారులు సమక్షంలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం, ఎలక్షన్ అనంతరం ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం బాక్స్‌లను ఏ విధంగా జాగ్రత్త చేయాలి,స్ట్రాంగ్ రూములు చుట్టూ ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలి,బారికేడ్లు ఏ విధంగా ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాలు చర్చించామన్నారు. స్ట్రాంగ్ రూముల భద్రత కొరకు కేంద్ర సాయుధ బలగాలను,జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులను ఎక్కడ నియమించటం స్ట్రాంగ్ రూమ్‌లోకి ఈవీఎం బాక్సులు తీసుకు వచ్చే బస్సులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలి అనే విషయాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. బాపట్ల డిఎస్పీ సి.హెచ్. మురళీకృష్ణ, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ వై.శ్రీహరిలు పాల్గొన్నారు.

రేపు షర్మిల జిల్లాలో పర్యటన

-మీడియా సమావేశంలో ఈదా ప్రకటన

విశాలాంధ్ర-ఒంగోలు: ఈనెల 22వ తేదీన అనగా సోమవారం ఉదయం 10 గంటలకు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల అజితారావు నామినేషన్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈదా మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ ఏడు నియోజకవర్గాల అభ్యర్థులు ,రాష్ట్ర నాయకులు ,జిల్లా కార్యవర్గ కమిటీ నాయకులు ,మండల పార్టీ అధ్యక్షులు ,గ్రామ కమిటీ అధ్యక్షులు ,అభిమానులు ,కార్యకర్తలు అందరూ వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, పిసిసి సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసన్నరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల మోషే, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోరంట్ల కోటేశ్వరరావు, ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

23న కరణం వెంకటేష్ నామినేషన్

విశాలాంధ్ర - చీరాల : బుధవారం వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నానని,నియోజకవర్గ ప్రజలందరు మద్దతు తెలపాలని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కోరారు. శనివారం వైఎస్ఆర్‌సీపీ క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రకటనలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులతో చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయను న్నానని,చీరాల నియోజకవర్గ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొని ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చీరాల అభివృద్ధికి కృషి చేస్తా

- చీరాల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చీరాల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు.శనివారం చీరాల నెహ్రూ కూరగాయల మార్కెట్,ఫ్రూట్ మార్కెట్‌లో కరణం వెంకటేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల ఇబ్బందులను కళ్ళారా చూసిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదల అభ్యున్నతి కోసం నవరత్న పథకాలు అమలు చేశారని,ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు.వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలతో పాటు చెప్పని వాటిని కూడా ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు. కరోనా మహమ్మరి ప్రభావంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేకున్నా పేదల బాగుకోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతుతో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని,బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను,చీరాల ఎమ్మెల్యేగా తనను నియోజక వర్గ ఓటర్లు తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.కూరగాయల మార్కెట్లో దుకాణాలన్నీ తిరుగుతూ ఎన్నికల్లో తనను గెలిపించా లని, ఫ్యాను గుర్తుపై ఓటేయాలని కోరారు. ముందుగా నల్ల గాంధీ బొమ్మ సెంటర్లోని వేణుగోపాలస్వామి గుడి,మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ,చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాసిమల్ల బ్రదర్స్, బొనిగల అమృతరావు,కలవకూరి యానాదిరావు, క్లస్టర్-2 యువత అధ్యక్షులు హచ్ రమేష్,గోలి జగదీష్,సేవదళ్ సెక్రటరీ గోలి గంగాధర్,మల్లెల లలిత రాజశేఖర్,జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు, తలకాయల సుధీర్, కోడూరి ప్రసాదరెడ్డి, జంగా ప్రేమ్ కుమార్,కట్టా చంద్ర,వైఎస్ఆర్‌సీపీ అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణే లక్ష్యం

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం, ఆముదాలపల్లి, గోకర్ణమఠం తదితర సమస్యాత్మక గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా ఎస్పీ పరిశీలించారు.పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, పోలింగ్ కు ముందు రోజే తగిన లైటింగ్, బ్యారికేటింగ్ ఏర్పాటు చేయించు కోవాలన్నారు.పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా తగిన భద్రత చర్యల తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్నిచోట్ల అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్నారు.మే 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిలో గతంలో ఏదైనా అవాంఛనీయ ఘటనలో జరిగిన లేదా జరగడానికి అవకాశం ఉన్న గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా మిగిలిన వాటిని సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, క్యూలైన్ల ఏర్పాటు, తగిన లైటింగ్, బారికేడింగ్ తదితర విషయాల గురించి పోలీస్ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. నిజాంపట్నం, చందోలు పరిధిలోని ఎస్.ఎస్.టి బృందాలు ఎలా విధులు నిర్వహిస్తున్నారు, వాహన తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారు, వారి పనితీరు ఎలా ఉందని తనిఖీ చేసి వారికి సూచనలు ఇవ్వడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అనుక్షణం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఆయన వెంట రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున, నిజాంపట్నం ఎస్ఐ జి.శ్రీనివాసరావు, ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'గొట్టిపాటి'ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర-అద్దంకి: రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ బిజెపి శ్రేణులకు పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక కామేపల్లి కళ్యాణ మండపం నందు బిజెపి నేతలు ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు.

అనంతవరంలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని అనంతవరం గ్రామంలో పర్యటించారు.గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.టీడీపీ నాయకులు రావి శ్రీనివాసరావు కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ సర్పంచ్ ఏడవల్లి కామేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసినారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమై టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి తెలియజేసి ఇంటింటి ప్రచారం ముమ్మురంగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ,నిమ్మల సాంబశివరావు,పెరవల్లి వెంకట్రావు,కొరటాల వీరయ్య చౌదరి, పెరవలి సునీల్ కళ్యాణ్, దోప్పలపూడి వేణు,కొరటాల రామకృష్ణ, కొండయ్య, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి నివాళులర్పించిన హనిమిరెడ్డి



విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కూకట్లపల్లి గ్రామానికి చెందిన ఇప్పల సుబ్బారెడ్డి శనివారం మృతి చెందాడు.అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి సుబ్బారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట ఆయా గ్రామాల వైకాపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.